




రామన్న రాజన్నల ప్రేరణతో

నా దేశం నా స్వప్నం

చిత్తూరు.ఎస్.మురుగేశన్

స్వతంత్ర పాత్రికేయులు

Cell:9866621318



Foto Twist

PHOTO STUDIO

(Studio & Video Mixing Shop)



- ★ Passport@1mnt
- ★ Canvera Allbums
- ★ HD Video Coverage
- ★ Stills&Video contract

Old Busstand, Chittoor

నా దేశం నా స్వప్నం

మన భారత దేశం .దేశ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు సహేతుక పరిష్కారాలు కూర్చి - మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదిగారికి పంపి - ప్రధాన మంత్రి కార్యాలయం అధికారికంగా "కెప్ట్ ఆన్ రెకార్డ్" అని యాభై ఒక్క రూపాయలు పెచ్చించి మరి ఉత్తరా ముఖంగా తెలిపిన నా సలహాలను సంకలనం ఇది.

ఇది అమలు కావడం - కాక పోవడం మీ చేతుల్లో పనే .ఈ పరిష్కారాలు మీకు నచ్చితే జస్ట్ ఒక్క అర్ధ రూపాయి ఖర్చు పెట్టి ఒక పోస్టు కార్డు కొనుక్కొని - నరేంద్ర మోదికి ఒక్క ముక్క వ్రాయండి.

"అయ్యా మోదిగారు ! మా ఊరికి చెందిన చిత్తూరు మురుగేశన్ తమకు 2014,జూలై,16 న స్పీడు పోస్టు ద్వారా పంపిన సలహాలను రెకార్డులోపెట్టుకుంటే ఏమీ కాదు.

దయ చేసి అమలు చెయ్యండి. చేస్తే మీ తుది శ్వాస దాక మీరే ప్రధానిగా ఉంటారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో - భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఉండి పోతారు"

“ సమాజమే నా దేవాలయం - పేదప్రజలే నా దేవుళ్ళు “ అన్న స్వర్గీయ ఎన్.టి.ఆర్ . “ భూమి మీద పడ్డ ప్రతి నీటి బింధువును సేధ్యానికి వినియోగిద్దాం - పండిన ప్రతి గింజతో పేదవానికి ఆకలి తీరుద్దాం” అన్న స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.ఆర్ గార్ల ప్రేరణతో ...

ఆపరేషన్ ఇండియా 2000

(మన దేశం సూపర్ పవర్ కావడానికి —ప్రతి భారతీయుడు హాయిగా బ్రతకడానికి మన ప్రధాని అమలు చెయ్యవలసిన సంస్కరణలు)

భాగం:1

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో సింహ భాగం రుణాలు.రుణాల పై వడ్డీలు .చక్కిర వడ్డీలు చెల్లించడానికే సరి పోతుంది .కొన్ని సాహసోపేత నిర్ణయాలు తీసుకుని విదేశి రుణాలను తీర్చి వేయ కలిగితేనే ఆది కష్టం అంత సు:ఖంలా సత్ఫలితాన్ని ఇస్తుంది.

అ) రాష్ట్రపతి .గవర్నర్ పదవుల రద్దు –వారి పాత్రను సుప్రీం కోర్టు/హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులు పోషించగలరు .

ఆ)రాష్ట్రపతి భవన్.పార్లెమెంట్ భవనం.ప్రధాన మంత్రి అధికారిక నివాసం.రాష్ట్రాల్లోని గవర్నర్ భవన్లు .అసెంబ్లి

భవనాలు,సి.ఎం.ల అధికారిక నివాసాలు -వీటన్నింటిని గ్లోబల్

టెండర్ పిలిచి లీజుకు ఇచ్చి వేయడం

గమనిక: భవిష్యత్తులో సమావేశాలు వీడియో కాన్ఫరెన్సు

పద్ధతినే జరుగుతాయి కాబట్టి విర్చు వల్ కార్యాలయాలు

నడుస్తాయి కాబట్టి ఇవి సుసాధ్యమే

ఇ)స్విడ్జర్లాండ్ బ్యాంకు తరహాలో మన దేశంలోను ఒక

బ్యాంకు స్థాపిస్తే విదేశాల్లో మొరుగుతున్న నల్లధనం తనంతట

తనే రెక్కలు కట్టుకుని స్వదేశం చేరుతుంది

ఈ)వాహనాలకు పెట్రోలుతో పాటు ఎథనాల్ ౬౦:4౦

నిష్పత్తిలో వినియోగించే ఎసలు బాటు. లగ్జరి కార్లకు డీజల్ పై

రాయితీ రద్దు.

ఉ) వారానికి ఒక దినాన్ని కాలుష్య వ్యతిరేక దినంగా ప్రకటించి

బస్సులు,రైళ్ళు మినహా అన్ని వాహనాల రాక పోకలను

నిషేదించడం (రక్ష,వైద్య,అత్యవసర సేవలకు మినహాయింపు)

ఎ)దేశంలోని 18+వయస్సుగల ప్రతి పౌరునికి ఉచిత సైకిల్

పంపిణి -సైకిళ్ళకు మెయిన్ ట్రాక్

ఏ)వ్యభిచారానికి చట్ట బద్దత

భాగం:౨

కేంద్ర బడ్జెట్లో రుణాలు.వడ్డీలు కాకుండా అత్యధిక దనం కేటాయింప పడేది రక్షణకే. దీనిని ఎదోలా తగ్గించుకోకలిగితేనే దేశ ప్రగతి సాధ్యం

అ)పాక్.చైనా.బంగ్లాదేశ్ వివాదస్పదం చేస్తున్న భారత భూభాగాలను ఐక్య రాజ్య సమితి కార్యకలాపాలకు మాత్రం పరిమితం చేసి సతరు భూభాగం యొక్క రక్షణను ఐరాస శాంతి పరిరక్షణ దళం గైకొనేలా చూడడం.

ఆ)నక్సల్ ప్రభావిత ప్రాంతాల నిర్వహణ.ప్రభుత్వ ప్రగతి/సంక్షేమ పథకాల అమలును నక్సల్సు మద్దత్తు దారులుగా ముద్రపడిన పౌర హక్కుల సంఘాల వారికి అప్పగించడం.

భాగం:౨

కేంద్ర బడ్జెట్లో రుణాలు.వడ్డీలు కాకుండా అత్యధిక దనం కేటాయింప పడేది రక్షణకే. దీనిని ఎదోలా తగ్గించుకోకలిగితేనే దేశ ప్రగతి సాధ్యం

అ)పాక్.చైనా.బంగ్లాదేశ్ వివాదస్పదం చేస్తున్న భారత
భూభాగాలను ఐక్య రాజ్య సమితి కార్యకలాపాలకు మాత్రం
పరిమితం చేసి సతరు భూభాగం యొక్క రక్షణను ఐరాస
శాంతి పరిరక్షణ దళం గైకొనేలా చూడడం.

ఆ)నక్సల్ ప్రభావిత ప్రాంతాల నిర్వహణ.ప్రభుత్వ ప్రగతి/సంక్షేమ
పథకాల అమలును నక్సల్స్ మద్దత్తు దారులుగా ముద్రపడిన
పౌర హక్కుల సంఘాల వారికి అప్పగించడం.

ఇవ్వాలి.(వారి వారసుల్లో అర్హులైన వారికి ఉద్యోగవకాశం
కలిపించ వచ్చు)

ఆ)ప్రస్తుత ఖాళిలు -పై తెలిపిన పరీక్షల కారణంగా ఏర్పడిన
ఖాళీలకు అభ్యర్థులను టెండర్ల ద్వారా మాత్రమే పూరించాలి.
అంటే కావల్సిన అర్హత ఉండి తక్కువ జీతానికి పని చేయడానికి
ముందుకొచ్చే వారికి ప్రాధాన్యత.

ఇ)శని ఆదివారాలు .స్వాతంత్రయ దినోత వం మినః అన్ని
శెలవులను రద్దు చెయ్యాలి సం.లో 11 నెలల పాటు

నిరాటకంగా పని చేసిన వారికి మాత్రం నెల రోజుల శెలవు+జీతం

ఈ)చెరువులు.ఏర్లు.కొలములు.జలాశయాలను ఆక్రమించిన వారి వివరాలను సేకరించి సైన్యం చే తగు కఠిన చర్యలు (ఆక్రమణల తొలగింపు+ఖైదు).లింకింగ్ చానల్సును ఆక్రమించిన వారు తమ భవనాలకు యు.జిలో వాటిని పునరుద్ధరించే అవకాశం .వీలు కాకుంటే కూల్చి వేయడం.ఈ వ్యవహారాల్లో ఎదురయ్యే వ్యవహారాలను పరిష్కరించడానికి Fast Track special courts ఏర్పా టు

ఉ)ప్రతి పౌరుడు ఆన్లైన్ ద్వారా తన వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వానికి అంద చేసే ఏర్పా టు (సాముహిక.ఆర్థిక స్థితిగతుల పై) ఎటువంటి క్రాస్ చెక్ చెయ్యకనే వీటి ఆధారంగా ప్రభుత్వ ప్రగతి /సంక్షేమ పథకాల రూప కల్పన. (అయితే 3 నెలల లోపు ర్యేండమ్ స్యాంపుల్ ప్రాతిపదికన ఫీల్డు చెక్ అప్ చేయాలి .తప్పుడు సమాచారం ఇచ్చిన వారి పై క్రిమినల్ చర్యలు -ఈ విషయాన్ని ముందుగానే తగు రీతిలో తెలపడం ముఖ్యం)

ఊ)రోడ్ల నిర్మాణం కేవలం ప్లాస్టిక్ వ్యర్థాలతోనే జరిగే ఏర్పా టు.

రు)కోర్టులు 365 రోజులు,16 గంటలు పని చేసే ఏర్పా టు. ఏ సిబ్బందైనా 8 గం.లకు మించి పని చెయ్యకుండా అదనపు సిబ్బంది నియామకం. షిఫ్టు పద్ధతి.

రూ) మత సంస్థలు కాలక్రమంలో మతపరమైన కార్యకలాపాలను తగ్గించుకుని దేశ ప్రగతికి సహకరించే ఏర్పా టు. ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో పెద్ద ఆలయాలు,మఠాలు,ప్రార్థనా మందిరాలు సోలార్,విండ్ మిల్ ద్వారా విద్యుత్ ,బయోగ్యాస్ యూనిట్లతో గ్యాసు జెనరేట్ చేసి సతరు ఊళ్ళకు విద్యుత్/గ్యాసు సరఫరా చేసే ఏర్పా టు. సాముహిక వంట శాలలు-వాటికి గ్యాస్ సరఫరా.

ఎ)స్థానిక కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్ ఎదురుగా నాటి ఎస్.టి.డి బూత్ తరహాలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పా టు చేసి చిరు వ్యాపారులకు/ఫుట్ పాత్ వ్యాపారులకు డి.ఎల్ (డెయిలి లోన్) అందించే ఏర్పా టు.

భాగం:4

అ)దేశంలోని 10 కోట్ల మంది నిరుద్యోగులతో ప్రత్యేక సైన్యం -

సతరు సైన్యం చే నదుల అనుసందానం. జలమార్గ రవాణాకు అనువుగా కాల్వల నిర్మానం.

ఆ)గ్రామ పరిధి మొదల్గొని రైతు సంఘాల ఏర్పా టు.

వ్యవసాయ పొలాలను సతరు సంఘానికి లీజు ప్రాతిపదికన

అప్ప చెప్పి సమిష్ఠి వ్యవసాయం.

ఇ)సైన్యం.ప్రత్యేక సైన్యంలో ఒక విభాగం చే వ్యవసాయ

ఉత్పత్తుల నిల్వకు అవసరమైన గిడ్డంగులు. కోల్డు స్టోరేజిల

నిర్మాణం. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అవసరమైన

రోడ్లు.రైల్వే లైన్ల నిర్మాణం.

ఉ)నదుల అనుసంథాన కార్యక్రమంలో పెట్టుబడి పెట్టే విదేశి

వ్యాపార సంస్థలకు మాత్రమే భారత దేశంలో వ్యాపార అవకాశాలు.

ఊ) సంపూర్ణ మద్యపాన నిషేదం -ఆల్కహాలిక్సుకు కొకొ కోలా

మెషిన్ తరహాలోని యంత్రాల ద్వార కాస్టు ప్రైజుకే మద్యం.

ఋ) ప్రతి విథ్యార్ధి తన శరీరం .మనస్సు.బుద్ధి

.కుటుంభం.సమాజం.రాష్ట్రం.దేశం.ప్రపంచం గురించిన అవగాహణ పొంది తన కాళ్ళ పై తాను నిలబడి కుటుంభం మొదల్గొని దేశం దాక తన భాద్యతల్ని నిర్వర్తించేలా తీర్చి దిద్దే విద్యా విదానం

ఎ)విద్య అందించిన సంస్థకే విధ్యార్ధికి ఉధ్యోగం తెచ్చి పెట్టే భాధ్యత.

ఏ)కలుషిత వ్యర్ధాలను నదుల్లోకి /సముద్రంలోకి విడిచి పెట్టే పరిశ్రమలకు నిషేదం

ఒ) విద్యుత అవసరాలలో కనీశం 50 శాతం సోలార్/విండ్ మిల్/బయోగ్యాస్ ద్వారా సమీకరించుకునే ఏర్పా టు

ఓ)పోలీసు శాఖలో ఖాళీలను తక్షణం పూరించడం -అలానే ప్రస్తుతం ఉన్న ఉధ్యోగాల సంఖ్యను మూడింతలుగా పెంచడం .షిప్టు పద్దతి అమలు చేయడం.ప్రతి పోలీస్ స్టేషన్లోను సి.సి.కేమరాల ఏర్పా టు+ వెబ్ కాస్టింగ్

పోలీసు శాఖ ప్రాధమిక దర్యాప్తు.కేసు నమోదుకే పరిమితం.

కోర్టుల్లో నేరాలను రుజువు చేసేందుకు ప్రత్యేక సంస్థ ఏర్పా టు.

గమనిక

ఇందాక చెప్పిన అంశాలను అమలు చేయడం -చేసాక

రాజ్యాంగ సవరణ చేసి ప్రధానిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకునే

విదానానికి శ్రీకారం.ప్రధానికి వీటో పవర్.

ఎన్నికల్లో పార్టీలకు లభించిన ఓట్ల శాతం ప్రాతిపదికన

ఎం.పీలను నామినేట్ చేసుకునే వీలు.ప్రతి పార్టీ అన్ని స్థానాలకు

తమ అభ్యర్థులను ముందుగానే ప్రతిపదించాలి. ఎవరైనా

ఆకస్మికంగా మరణిస్తే ఉప ఎన్నికలకు వెళ్ళకుండా తమ

అభ్యర్థుల పట్టికలోని తదుపరి అభ్యర్థిని ఎం.పి గా ప్రతిపాదించ వచ్చు.

నూరు శాతం పోలింగ్ జరిగేంతవరకు మ్యేన్ లెస్ పోలింగ్

కేంద్రాలు కొనసాగాలి .ఓటిచ్చిన ఓటరుకు రశీదు ల్యేమినేట్

చేయబడి అందే ఏర్పా టు .సతరు రశీదులో ఓటు వేసిన

తేది/సమయం నమోదై ఉండాలి .

ప్రభుత్వ ఉద్యోగాలు/ దేశ ప్రగతి /సంక్షేమ పథకాల్లో

ముందుగా ఓటిచ్చిన వారికే అధిక ప్రాధన్యత

ఎందుకీ ఉబలాటం?

దేశంఏమై పోతేనేమి? ప్రజలు ఏమై పోతేనేమి? నీకెందుకీ తీట? ఎందుకీ దురద? 1986 నుండి ఇదే సోది వింటున్నాం.. నువ్వేమో 1997 నుండి అందరు ప్రముఖులకు ఈ స్వప్నాలను లేఖల ద్వారా పంపుతూనే ఉన్నావు! ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.

ఆ రోజుల్లో చంద్రబాబు స్పందించ లేదని 5 సం.లు పోరాడావు. స్పందించారు. ఏమై పోయింది? ఏమీ కాలేదు.. ఏమీ అవ్వదు.ఈ రోజు మోడి. ఈ స్వప్నాలు,సలహాలను మోడి నిజం చేస్తాడా? నో చాన్స్! అయినా పేపరు,ప్రింటింగ్ ఖర్చులు దండగ ! – నా మీద అభిమానం గల వారు నన్నడిగే ప్రశ్నలు ఇవే!

మరి ఎందుకీ ఉభలాటం?

ప్రతి ఎదవకు ఒక సిద్ధాంతం ఉంటుంది. అలాంటిది ఒకటి తనకు ఏడ్చిందని తెలియకనే ఆ సిద్ధాంతం భలంతో ఎన్నో కొంపలు కూల్చి మరి ఆనందంగా బతికేస్తుంటాడు. వన్ ఫైన్ మార్నింగ్ తన సిందాంతం తప్పని – తన బతుకే దండగని తెలుసుకుని పిచ్చి వాడవుతాడు/ఆత్మ హత్య చేసుకుంటాడు. లేదా లో లోపల కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ –పై పైకి నవ్వుతూ బతికేస్తుంటాడు. తను తప్పా లోకమే ఆనందంగా ఉందని అపార్థం చేసుకుని అందరిని బాధ పెడుతూ తాను భాధ పడుతూ బతికేస్తాడు.

ఏ ఎదవదైనా సరే –ఏ మహాత్ముడిదైనా సరే ఏ సిద్ధాంతమైనా సరే అన్నీ కల్పితమే. అసలు సిసలైన అక్షర సత్యమైన సిద్ధాంతం ఒకటే అది ..”మరణం

తప్ప అన్నీ అభూత కల్పనలే –చావు తలుపు తట్టిన నాడు అన్ని సిద్ధాంతాలు చేతులెత్తేస్తాయి.

తలుపు తట్టే చావును చిరునవ్వుతో ఆహ్వానించాలంటే అది మానవ సాధ్యం కానే కాదు. మరణంతో ఆనందంగా కర చాలనం చెయ్యాలంటే మనం దేవుడై తీరాలి. స్వార్థం మనిషిని దిగజార్చి కేవలం జంతువుగా బతకనిస్తుంది. నిస్వార్థం దేవుడే ఈర్ష్య చెందేటంత ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది.

ఎంత బతుకు బతికినా చావు తథ్యం. నిస్వార్థమే మన నినాదమైతే అదే మన విధానమైతే ఆ చావుకు చావు తథ్యం. నా కుటుంభం నన్ను స్వార్థ పరుడ్ని చేసి – దిగజారుస్తుంది. మరణానికే కాదు మరణం యొక్క ఛాయలైన పేదరికం,ఒంటరి తనం,తిరస్కారం,చీకటి,కాలం,దూరాలకు సైతం పనికేలా చేరుస్తుంది.

ఈ విశ్వం నా ఇల్లైతే, సంస్థ మానవావని నా కుటుంభమైతే –నేను దేవుడ్ని కాలేక పోయినా –దేవుడ్ని సైతం శాసించ కలిగే స్థితికి చేరుకుంటా.

ఈ ప్రకరియలో భాగమే ఈ దేశం –ఈ దేశ ప్రజల గురించిన నా స్వప్నాలు.

ప్రపంచీకరణ, సరళీకరణల పుణ్యమా అంటూ ప్రపంచమే ఒక గ్రామం అయ్యింది. హనుమన్న తోకకు పెట్టిన నిప్పు లంకనంతా కాల్చినట్టుగా –మన ఏలికలు,పాలకులు తీసుకునే తప్పుడు నిర్ణయాలు భావితరాలనే కాదు, మనలను సైతం దివాళా తీయించ గలవు.

ఈ విశ్వం నా ఇల్లైతే, సంస్థ మానవాళిని నా కుటుంబమైతే — నేను దేవుడ్ని కాలేక పోయినా — దేవుడ్ని సైతం శాసించ కలిగే స్థితికి చేరుకుంటా.

ఈ ప్రక్రియలో భాగమే ఈ దేశం — ఈ దేశ ప్రజల గురించిన నా స్వప్నాలు.

ప్రపంచీకరణ, సరళీకరణల పుణ్యమా అంటూ ప్రపంచమే ఒక గ్రామం అయ్యింది. హనుమన్న తోకకు పెట్టిన నిప్పు లంకనంతా కాల్చినట్టుగా — మన ఏలికలు,పాలకులు తీసుకునే తప్పుడు నిర్ణయాలు భావితరాలనే కాదు, మనలను సైతం దివాళా తీయించ గలవు.



" సమాజమే నా దేవాలయం - పేదప్రజలే నా దేవుళ్ళు "



" భూమి మీద పడ్డ ప్రతి నీటి బింధువును సేధ్యానికి వినియోగిద్దాం - పండిన ప్రతి గింజతో పేదవానికి ఆకలి తీరుద్దాం"


Cell:9866621318
SIREE
ladies & KidsOnly
beauty care
Bridal Mekaup
Wedding Jewelers available
#17-485, (Upstairs Jeethu Mobiles)
Sundarayyar lane,Chittoor